CAREERINDIA

**CCE PF**
**CCE PR**

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **85-L** ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ

**Code No. : 85-L** **Subject : SOCIAL SCIENCE**

**(ತೆಲುಗು ಭಾಷಾಂತರ / Telugu Version)**

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ + ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Fresh + Private Repeater)**

సామాన్య సూచనలు :

i) ఈ ప్రశ్నసహిత జవాబు పత్రంలో లక్ష్యాత్మక మరియు విషయాధారిత ప్రశ్నలు మొత్తం 57 ప్రశ్నలున్నాయి.

ii) ప్రతి లక్ష్యాత్మక ప్రశ్నకెదురుగా స్థలం వదలబడింది. మీరు సరైన జవాబు ఎన్నుకుని మొత్తం జవాబును, దాని క్రమాక్షరాన్ని ఇవ్వబడిన స్థలంలో రాయాలి.

iii) విషయాధారిత ప్రశ్నలకు వాటి కింది భాగాన స్థలం కేటాయించబడింది ఆ స్థలంలోనే జవాబు రాయాలి.

iv) లక్ష్యాత్మక, విషయాధారిత ప్రశ్నలకెదురుగాగల సూచనలను అనుసరించండి.

v) జవాబులను పెన్సిల్‌తో రాయరాదు. అలా రాస్తే మూల్యాంకనం చేయబడవు. (గ్రాఫులు, చిత్రాలు, మ్యాపులు తప్ప)

vi) బహుళైచ్ఛిక ప్రశ్నలు, ఖాళీస్థలాలు, జతపరచుట వంటి ప్రశ్నల విషయాంలో, ఎటువంటి చిత్తుపని, చెడిపి రాయుట, మార్కింగు వంటివి చేయరాదు. అలాచేస్తే మూల్యాంకనానికి పరిగణింపబడదు.

vii) ప్రశ్న పత్రిక చదవటానికి 15 నిమిషాలు ఎక్కువ సమయం ఇవ్వడమైనది.

viii) కుడివైపుగల మార్జిన్‌లో ఎటువంటి రాతలు రాయరాదు.

www.careerindia.com

CAREERINDIA



I. ఈ కింది ప్రశ్నలకు లేక అసంపూర్ణ వ్యాఖ్యానాలకు నాలుగు ప్రత్యామ్నాయా జవాబులను ఇచ్చారు. వాటిలో సరియైన జవాబును ఎన్నుకొని జవాబుకై ఇచ్చిన స్థలంలో క్రమాక్షరంతోపాటు సంపూర్ణ జవాబును రాయండి : $10 \times 1 = 10$

1. భారత ప్రభుత్వ చట్టం 1935 ను ఒక ముఖ్యమైన నమోదు (రికార్డు) గా పరిగణించబడింది ఏందుకంటే అది

   (A) ప్రాంతలలో ద్విముఖ ప్రభుత్వాలను ప్రవేశపెట్టింది

   (B) నియంత్రణ మండళిని నియమించింది

   (C) మతాల ఆధారంగా ఎన్నికల క్షేత్రాలను ఏర్పరచింది

   (D) దేశంలో ఒక సమాఖ్య సృష్టికి దారితీసింది

2. **A** పట్టిలో సమాజ సంస్కర్తలు మరియు **B** పట్టిలో వారి రచనలను సూచించారు. వాటిని సరిగ్గా జతపరిచి సరియైన జవాబు గుంపును గుర్తించండి :

| | **A** పట్టి | | **B** పట్టి |
|---|---|---|---|
| (a) | రాజా రామ్‌మోహన్ రాయ్ | (i) | గులామగిరి |
| (b) | స్వామి దయానంద సరస్వతి | (ii) | సంవాద కౌముది |
| (c) | జ్యోతిబా ఫులె | (iii) | న్యూ ఇండియా |
| (d) | అనిబిసెంట్ | (iv) | సత్యార్థ ప్రకాశ |

| | ***a*** | ***b*** | ***c*** | ***d*** |
|---|---|---|---|---|
| (A) | i | iii | ii | iv |
| (B) | ii | iv | i | iii |
| (C) | iii | ii | iv | i |
| (D) | iv | i | iii | ii |

3. గ్రామీణ మహిళల వికాసానికి కర్నాటక ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన కార్యక్రమం

   (A) లోకాయుక్త (B) స్త్రీశక్తి

   (C) సాక్షర భారత్ (D) కుటుంబ కల్యాణ కార్యక్రమం

www.careerindia.com

CAREERINDIA



4. విశ్వసంస్థ చరిత్రలో 1948 డిసెంబర్ 10, మహత్వపూర్ణమైన రోజు. ఎందుకంటే ఆరోజు

(A) మానవహక్కులను ప్రకటించడమైనది

(B) విశ్వసంస్థను స్థాపించారు

(C) నిశ్శస్త్రీకరణను సాధించారు

(D) వర్ణబేధనీతి అంతమైయింది

5. మన రాజ్యాంగంలోని 24వ విధి మహత్వమైనది. ఎందుకటే, అది నిషేదించింది

(A) పిల్లలను పనిలో పెట్టుకోవడం (B) అస్పృశ్యత

(C) వరకట్నం (D) అవినీతి

6. ఈ భూపటములో గుర్తించిన నదీలోయల పథకాలను సరిగ్గా జతపరిచినది :




(A) 1 – నాగార్జున సాగర్, 2 – భాక్రానంగల్, 3 – కోసి

(B) 1 – భాక్రానంగల్, 2 – కోసి, 3 – నాగార్జున సాగర్

(C) 1 – కోసి, 2 – నాగార్జున సాగర్, 3 – భాక్రానంగల్

(D) 1 – నాగార్జున సాగర్, 2 – కోసి, 3 – భాక్రానంగల్

7. సముద్రతీరకోత అతి ఎక్కువగా కనబడు సముద్రతీర రాష్ట్రం

(A) కేరళ (B) తమిళనాడు

(C) ఒరిస్సా (D) పశ్చిమ బెంగాల్

8. భారతదేశ ఆర్థిక ప్రణాళికా పితామహుడు

(A) డా॥ ఎం.ఎస్. స్వామినాథన్ (B) డా॥ నార్మన్ బోర్లాగ్

(C) సర్ ఎం. విశ్వేశ్వరయ్య (D) రాజా రామ్‌మోహన్ రాయ్



www.careerindia.com

CAREERINDIA



9. హరిత విప్లవం సూచించునది

(A) ఆహార ధాన్యాల ఉత్పాదనలో పెరుగుదల

(B) చేపల ఉత్పాదనలో పెరుగుదల

(C) పాల ఉత్పాదనలో పెరుగుదల

(D) మాంసం ఉత్పాదనలో పెరుగుదల

10. విప్రో సాంకేతిక జ్ఞాన సంస్థ అధ్యక్షులు

(A) ఏక్తా కపూర్ (B) ధీరూ బాయి అంబాని

(C) నరేష్ గోయల్ (D) అజీమ్ ప్రేమ్‌జీ

II. క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంతో జవాబు రాయండి : 14 × 1 = 14

11. భారతీయులు జానపద చరిత్రకు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చారు. ఎందుకు ?

12. స్వామి వికవేకానందుడు రామకృష్ణ మిషన్‌ను ఎందుకు స్థాపించారు ?

13. రష్యాలో 1905 లో ఝార్ దొరలకు వ్యతిరేకంగా విస్తారమైన వ్యతిరేకత ఏర్పడింది. ఎందుకు ?

14. విశ్వశాంతికి మరియు సహజీవనానికి వర్ణబేధ నీతి ఏవిధంగా తీవ్ర పరిణామాలు కలుగజేయును ?

15. ఆఫ్రికాలో వర్ణబేధ నీతికి వ్యతిరేకంగా పోరాడినవారు ఎవరు ?

16. సమాన వేతన చట్టంను ఎందుకు అమల్లోకి తెచ్చారు ?

17. 'బాలకార్మికుల పునర్వసతి సంక్షేమ నిధి' ని ఎందుకు స్థాపించారు ?

18. ఉత్తర భారతదేశంలో, వేసవికాలంలో ఉష్ణోగ్రత ఎక్కువగుటకు కారణమేమి ?

www.careerindia.com

CAREERINDIA



19. బీడు భూములను వ్యవసాయానికి ఎలా ఉపయోగించవచ్చు ?

20. భారతదేశ రైతులు ఎక్కువగా జూన్ లేదా జులై నెలలో విత్తనాలు విత్తి అక్టోబర్ నెలలో పంటలు కోస్తారు. ఎందుకు ?

21. గనుల ప్రదేశంలో భూకుదింపులు ఏర్పడుటకు కారణమేమి ?

22. కేంద్ర ప్రభుత్వ ఆదాయ-వ్యయాల పట్టికను లోకసభలో ఎవరు నివేదిస్తారు ?

23. 'బ్యాంకులకు బ్యాంకు' అని ఏ బ్యాంకును పిలుస్తారు ?

24. జిల్లా పారిశ్రామిక కేంద్రాలను ఎందుకు స్థాపించారు ?

III. కింది ప్రశ్నలకు రెండు వాక్యాలలో జవాబు రాయండి : 25 × 2 = 50

25. 'సముద్రయానానికి వైజ్ఞానికాభివృద్ధికారణం' ఈ వ్యాఖ్యానాన్ని సమర్థించండి.

26. హైదరాబాద్-కర్నాటక ప్రదేశాలేవి ?

27. గోవాను పోర్చుగీసువారి నుండి ఎలా విముక్తి చేయబడింది ?

లేదా

నిరాశ్రితుల సమస్యను భారతదేశం ఎలా ఎదుర్కొంది ?

28. 'నాజి సిద్ధాంతం జర్మనీని నాశం చేసింది'. సమర్థించండి.

29. మతవాదం దేశ సమైక్యతకు అడ్డంకి. ఎలా ?

30. 'ప్రపంచ స్థాయిలో ఆర్థిక సమస్యలు పరిష్కరించడంలో IMF ప్రముఖ పాత్ర వహించింది'. ఈ వ్యాఖ్యానాన్ని సమర్థించండి.

www.careerindia.com

CAREERINDIA



31. స్వయం సహాయక గుంపు అనగానేమి ?

32. భారతదేశ పర్యాయ పీఠభూమి ఆర్థికంగా ఎక్కువ ప్రాముఖ్యత పొందింది. స్పష్టీకరించండి.

33. మట్టి హరింపును ఎలా అరికట్టవచ్చును ?

34. నిత్యహరిద్వర్ణ అరణ్యాలు మరియు ఎడారి అరణ్యాల మధ్యగల వ్యత్యాసాలను తెల్పండి.

35. సాంప్రదాయిక శక్తివనరుల ఉపయోగాన్ని మితం చేయడం ఇప్పుడు అనివార్యమెయింది. ఎందుకు ?

36. సంపర్కం యొక్క ప్రాముఖ్యతను తెల్పండి.

37. గ్రామీణ ప్రజలు నగరాలకు వలసపోవడాన్ని అరికట్టు విధానాలెవి ?

38. తలసరి ఆదాయం అభివృద్ధియొక్క నిజమెన మాపనం కాకూడదు. ఎందుకు ?

39. ప్రపంచీకరణం పరిసరాల పతనానికి కారణమవుతూవుంది. ఎట్లు ?

40. భారతదేశ విప్లవకారుల నాయకులను కొంతమందిని పేర్కొనండి.

41. భారతదేశంతన స్వాతంత్ర్యంతోపాటు ఎదుర్కొన్న సమస్యలేవి ?

42. భారతదేశం నుండి యూరోప్‌కు ఎగుమతి అగుచున్న వస్తువు లేవి ?

43. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఎదురెన ప్రముఖ సమస్యలేవి ?

44. భారతదేశం - పాకిస్తాన్ మధ్య ఉద్వేగాలకు కారణమెన విషయాలను తెల్పండి.

45. నిరుద్యోగం యొక్క పరిణామాలేవి ?

46. భారతదేశంలో గల ప్రముఖ ఖనిజ వనరులేవి ?

www.careerindia.com

CAREERINDIA



47. సంపర్కం విధాలేవి ?

48. మానవుని జీవిత కాలం పెంచుటకు తోడ్పడు అంశాలను తెల్పండి.

49. బ్యాంకులలో తెరువదగు ఏవైన రెండు ఖాతాల పేర్లను తెల్పండి.

IV. కింది ప్రశ్నలకు ఆరేసి వాక్యాలతో జవాబు రాయండి : 6 × 3 = 18

50. 1857 నాటి తిరుగుబాటుకు రాజకీయ మరియు ఆర్థిక కారణాలను వివరించండి.

లేదా

ఆంగ్లేయులు విద్యా క్షేత్రంలో చేపట్టిన సంస్కరణలను తెల్పండి.

51. భారతదేశ విదేశాంగ నీతిని రూపించటలో ప్రభావం చూపిన అంశాలను తెల్పండి.

లేదా

రష్యాతో భారతదేశ సంబంధాలు వివరించండి.

52. అస్పృశ్యత నివారణకు చేపట్టిన రాజ్యాంగబద్ధ మరియు శాసనబద్ధ విధానాలను వివరించండి.

లేదా

నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాలను తెల్పండి.

53. భారతదేశ ప్రముఖ ఓడరేవు లేవి ?

లేదా

పరిశ్రమల స్థానికీకరణంపై ప్రభావం చూపు అంశాలేవి ?

54. గ్రామీణాభివృద్ధి మహత్వాన్ని సంక్షిప్తంగా వివరించండి.

లేదా

కేంద్ర ప్రభుత్వపు పన్నేతర ఆదాయ మూలాలను తెల్పండి.

55. బ్యాంకు ఖాతా తెరవడం వలన కలిగే ప్రయోజనాలను తెల్పండి.

లేదా

జీవిత భీమా ప్రాముఖ్యతను వివరించండి.

www.careerindia.com

CAREERINDIA



V. కింది ప్రశ్నలకు ఎనిమిది వాక్యాలలో జవాబు రాయండి : 4

56. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ సేవలను వివరించండి.

VI. 57. భారతదేశ పటమును గీచి, దానిలో కిందివాటిని గుర్తించండి : 1 + 3 = 4

a) $82\frac{1}{2}^{o}$ తూర్పు రేఖాంశం

b) నర్మదా నది

c) కోరమండల తీరం

*అంధ విద్యార్థులకు మాత్రం ఈ ప్రశ్న : (ప్రశ్న సంఖ్య **57** కు బదులుగా)*

భారతీయ జనజీవనంపై హిమాలయాల ప్రయోజనాలేవి ? 4

www.careerindia.com